క్లుప్తంగా

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు ఆహ్వానం

సత్తుపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ విద్యను అభ్యసించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ టి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు ఇంటర్ లేదా సమాన స్థాయి కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు.

సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

వైరా: వైరా బోడేపూడి భవన్‌లో శనివారం సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా కేంద్రం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. మల్లెంపాటి రామారావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బండారు రమేష్, బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు, సమత, శ్రీనివాసరావు, ప్రకాశరావు, శ్రీనాద్‌బాబు, ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌పై విద్యార్థులకు అవగాహన

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో చిన్న, మధ్యతరహా సంస్థల ఆధ్వర్యంలో శనివారం స్టార్టప్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతిక సలహాదారు మేకల రామారావు మాట్లాడుతూ.. కొత్త విషయాలు నేర్చుకోవడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాలు, ఆలోచనలు అవసరమని సూచించారు. ఈ సందర్భంగా హెటిరో అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి వర్చువల్‌గా ఆవిష్కరించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఊటుకూరు శేషారత్నకుమారి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, విభాగాధిపతి డాక్టర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామసర్పంచ్ అంగిడి జాన్సీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సీడీపీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యుడు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పిల్లలను ఉన్నతంగా చదివించాలి

సత్తుపల్లిటౌన్: చదువే భవిష్యత్‌ను అందంగా తీర్చిదిద్దుతుందని.. పిల్లలను ఉన్నతంగా చదివించటమే మనం వారికిచ్చే గొప్ప ఆస్తి అని సత్తుపల్లి ఏసీపీ రామానుజం అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో శనివారం కాకర్లపల్లికి చెందిన సైకిల్ మెకానిక్ పాషా, షమీనా దంపతుల కుమార్తె సాధియ బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించిన సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిక్షా వితరణ

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి భర్త ప్రముఖ వైద్యుడు లయన్స్‌క్లబ్ జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు జన్మదినం సందర్భంగా వైరా మున్సిపాలిటీ గండగలపాడుకు చెందిన నిరుపేద కార్మికుడు మేరుగు ప్రసాద్‌కు రిక్షా వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయ్, బుచ్చిరామారావు, శ్రీను, రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కారేపల్లి: చీమలపాడు ఘటనలో కాలు కోల్పోయిన ఆంగోతు రవికుమార్‌కు మిత్రుడు, కారేపల్లి జ్యోతి చికెన్ సెంటర్ నిర్వాహకుడు పచ్చిపాల వెంకట్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో లోహిత ఫౌండేషన్ నిర్వాహకుడు బాలు నాయక్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారావుకు నివాళి

కల్లూరురూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడమే నర్సింహారావుకు నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. ఇటీవల మృతిచెందిన చింతకాని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నర్సింహారావు సంతాపసభ శనివారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం చిన్న కోరుకొండిలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రవికుమార్, తిరుమలరావు, మనోహర్‌రాజు, వెంకటేశ్వర్లు, రాము, శరత్, వీరస్వామి, దామోదరప్రసాద్, ఉమాదేవి, సంధ్యారాణి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, వెంగళరావు, నాగిరెడ్డి, రామ్మోహన్‌రావు, మల్లికార్జునరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రగతి పథంలో.. ‘కల్లూరు’

- దిన దినాభివృద్ధి చెందుతున్న పట్టణం
- రూ.కోట్లాది నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

సండే స్పెషల్



కల్లూరులో మినీ స్టేడియం



నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాండ్



సొసైటీ నూతన భవనం

కల్లూరు: ప్రజల అవసరాలకు అనుగుణంగా కల్లూరు పట్టణం ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది. పట్టణంలో 23,000 మంది జనభా ఉండగా 14,350 ఓటర్లు, 5,100 ఇళ్లు ఉన్నాయి. కాగా పట్టణ ప్రజల అవసరాల కోసం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంతో.. ఇచ్చట 6 పడకలకు పరిమితమైన ప్రభుత్వాస్పత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయించి 50 పడకల ఆస్పత్రిగా మార్చారు.

- ఆస్పత్రి నూతన భవనానికి రూ.10.50 కోట్లు నిధులు మంజూరు చేయించి దానికి వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్‌రావుతో శంకుస్థాపన చేయించారు. ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించడం కోసం కావాల్సిన వైద్యులు, సిబ్బంది నియామకానికి కృషి చేస్తున్నారు.
- కల్లూరులో సరైన బస్టాండ్ లేక ప్రజలు ఎండకు, వానకు ఇబ్బంది పడుతుండడంతో స్థానికుల కోరిక మేరకు నూతన బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే, గ్రామ పంచాయతీ, గ్రామస్తులు సహాయ సహకారాతో అక్కడ సౌకర్యాల కల్పించారు.
- కల్లూరు సొసైటీ కార్యాలయం సుమారు 60 ఏళ్ల నుంచి అద్దె భవనంలో కొనసాగుతూ ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సొసైటీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఎమ్మెల్యే కల్లూరులోని కప్పలబంధం రోడ్ వద్ద ప్రభుత్వ స్థలాన్ని సేకరించి నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నాబార్డు నిధులు రూ.68 లక్షలు, కార్పస్ ఫండ్ రూ.12 లక్షలు మొత్తం రూ.80 లక్షలతో నూతన సొసైటీ భవనంతో పాటుగా 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణాలు చేపట్టడంలో ఆయన విశేష కృషి చేశారు.
- ఇరిగేషన్ ఎస్‌ఈ కార్యాలయం సత్తుపల్లికి మంజూరు కాగా, ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేలా కల్లూరుకు కార్యాలయాన్ని బదిలీ చేయించి రూ.1.98 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణం చేపట్టడానికి ఎమ్మెల్యే ముందుకొచ్చారు.
- కల్లూరు మండల కేంద్రంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తుండడంతో ఇక్కడ క్రీడాకారుల ఆకాంక్ష మేరకు రూ.3.40 కోట్ల మేరకు నిధులు మంజూరుకు కృషి చేసి, కలెక్టర్ వీపీ గౌతమ్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం నిర్మాణం అధునాతన హంగులతో నిర్మించారు. వీటితో పాటుగా పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

ఎమ్మెల్యే కృషితోనే అభివృద్ధి పనులు..



ఎమ్మెల్యే సండ్ర కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే సండ్రకు ఎవరూ సాటిలేరు. 60 ఏళ్లుగా సొసైటీ భవనం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి స్థలం కేటాయించడంతో పాటు నాబార్డు నుంచి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు.

– బోబోలు లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్, కల్లూరు

ప్రారంభానికి సిద్ధంగా ఉంది..



కల్లూరులో నూతనంగా నిర్మాణం చేపట్టిన సొసైటీ భవనం, గోదాం నిర్మాణాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మా సొసైటీ పరిధిలో 10,485 మంది సభ్యులు ఉండగా రూ.6.45 కోట్ల టర్నోవర్‌తో నడుస్తుంది. రూ.4.20 కోట్ల మేరకు పాడి గేదెలు, ద్విచక్ర వాహనాలపై రుణాలు అందించాం. రూ.50 లక్షల మేరకు ఎరువులు, విత్తనాల వ్యాపారం చేస్తున్నాం.

– బీరవల్లి శ్రీనివాసరావు, సీఈఓ

సత్తుపల్లికి దీటుగా తీర్చిదిద్దుతా..



అభివృద్ధిలో కల్లూరు వెనుకబడి ఉంది. దీంతో కల్లూరును అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రులు, సీఎం సహాయ సహకారాలతో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టగలిగాను. కల్లూరుకు బస్టాండ్, ఆస్పత్రి, మినీ స్టేడియం, ఇరిగేషన్, సొసైటీ భవనాలు నిర్మించడం జరిగింది. ప్రజల అవసరాల నిమిత్తం సత్తుపల్లికి దీటుగా కల్లూరును కూడా తీర్చిదిద్దుతా.

– సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్యే

మూడో రోజుకు చేరిన కార్మికుల సమ్మె



మధిర: సమ్మె శిబిరంలో జీపీ కార్మికులు



కొణిజర్ల: సమ్మెలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు



సత్తుపల్లిరూరల్: సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

మధిర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జీపీ కార్మికుల సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు అఖిల పక్ష నాయకులు సంఘీభావం తెలిపి సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఏన్కూరు: తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఏన్కూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు టీపీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, స్వర్ణ నరేందర్, నాగార్జున, ఆనందప్రసాద్, సత్యనారాయణ, అంజన్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

కల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధాకర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, సయ్యద్ వజీర్‌మియా, శ్రీను, గోపికృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలో సమ్మె చేస్తున్న కార్మికులకు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంఘీభావం తెలిపి కాసేపు దీక్షలో కూర్చొనయించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరభద్రం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణు వర్ధన్, నాయకులు విక్రమ్, వెంకయ్య, కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, నరేష్, భాస్కర్, నారాయణ, ఉపేందర్ పాల్గొన్నారు.

పెనుబల్లి: సమ్మె చేస్తున్న కార్మికులకు ట్రేడ్ యూనియన్ నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకుడు చెన్నారావు, రామకృష్ణ, యోబు, విఠల్‌రావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: పంచాయతీ వర్కర్ల సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సగ్గుర్తి సంజీవరావు, దూదిగం బసవయ్య తదితరులు ఉన్నారు.

తల్లాడ: తల్లాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మె శిబిరాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: సమ్మె శిబిరాన్ని సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్లు నాగరాజు, మల్లయ్య, పాండురంగారావు, సర్వేశ్వరరావు, రామకృష్ణ, నాయకులు యోబు, నునుగొండ చెన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి మారేశ్వరరావు, కోటేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వరరావు, రవి, మారేశ్వరరావు, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ప్రతిపక్షాలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రప్రకాశ్, ఎన్డీ మండల కార్యదర్శి ప్రకాశ్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, నాయకులు రామారావు, సురేందర్ మనియార్, తిరుపతిరావు, వీరప్రతాప్, నాగేశ్వరరావు, శ్రీను, వినోద్, గోపాల్, భీముడు, నందరాజ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పనులను నిలిపివేయండి: జీపీ కార్మికులు



కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కల్లూరు: కొత్తగా వచ్చిన కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టొద్దని కల్లూరు మేజర్ పంచాయతీలో కార్మికులు శనివారం ధర్నాకు దిగారు. ఇక్కడ పంచాయతీలో పనులు చేసేందుకు అధికారులు కొత్తగా 10మందిని తీసుకున్నారు. సమ్మెలో ఉన్న జీపీ కార్మికులకు విషయం తెలియడంతో వారు పనులు చేస్తున్న కార్మికులను అడ్డుకొని ఆందోళనకు దిగారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఎవరూ పనులు చేపట్టొద్దన్నారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై పుల్లారావు, ఎస్‌బీఐ ఏఎస్సై రామకృష్ణారెడ్డి, ఎంపీఓ వీరస్వామి, ఈఓ సీహెచ్ కృష్ణారావులు అక్కడకు చేరుకొని వారితో చర్చించారు. మీరు సమ్మెలో భాగంగా మీ ధర్నా చేసుకోవచ్చని, కాని ఇక్కడ పారిశుద్ధ్య పనులు చేపట్టకపోతే గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని తెలపడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా ఎంపీఓ వీరస్వామి మాట్లాడుతూ.. తాత్కాలికంగా మండలంలో 80 మంది వరకు, మేజర్ పంచాయతీలో 10 మందితో పనులను చేపట్టనున్నట్లు అధికారులు, సర్పంచ్‌లు నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, వజీర్‌మియా, శ్రీను, సుధాకర్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ గో బ్యాక్ అంటూ వామపక్షాల నిరసన



సత్తుపల్లి రూరల్: నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ

మధిర/సత్తుపల్లిటౌన్/తల్లాడ: డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ మధిర పట్టణంలోని బొడ్రాయి సెంటర్‌లో శనివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. సత్తుపల్లి రింగ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద, తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో వారు ప్లే కార్డులలతో ప్రదర్శన నిర్వహించి మోదీ గో బ్యాక్ అంటూ నిరశన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా నాయకుడు సత్తెనపల్లి నరేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, ఇకనైనా కుల, మతాల పేరుతో రాజకీయం పక్కన బెట్టి దేశ ప్రజల సమస్యలను చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇకపై బీజేపీ ఆటలు సాగవన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వడ్రాణపు మధు, దోర్నాల విజయ్, కోలేటి వెంకటేశ్వరరావు, చెరుకు కేశవరావు, కృష్ణప్రసాద్, రాంబాబు, లక్ష్మీ, రమాదేవి, కుమారి, సుశీల, దయామణి, కోటా ప్రేమ్‌కుమార్, ముఖ్య ప్రసాద్, ఇండికా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్దెల రాజమణికి షర్మిల నివాళి



రాజమణికి నివాళి అర్పిస్తున్న వైఎస్ షర్మిల

మధిర: వైఎస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు, రిటైర్డ్ సీఐ డాక్టర్ మద్దెల ప్రసాదరావు సతీమణి రాజమణికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నివాళి అర్పించారు. ఖమ్మం పట్టణంలోని కరుణగిరి చర్చిలో శనివారం రాజమణి దశదినకర్మ జరిగింది. ఈ కార్యక్రమంలో షర్మిలమ్మ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, నాయకులు

వైరా: బీసీ కులాల వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించడానికి నిర్ణయం తీసుకున్నందుకు వైరా నియోజకవర్గ మేదర సంఘం ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ నిరుపేద చేతి వృత్తుల వారిని ఆదుకోవడానికి సీఎం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, మేదర సంఘం చందా మదార్, నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో పేరెంట్స్ కమిటీ కార్యవర్గం ఎన్నిక

కల్లూరు : కల్లూరులోని గురుకుల పాఠశాల, కళాశాలకు సంబంధించి పేరెంట్స్ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంచెపోగు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా సంగెపు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జంగం జయరాజు, కార్యదర్శిగా మర్సకట్ల కిషోర్, కోశాధికారిగా పరిగడపు బాబూరావు, సంయుక్త కార్యదర్శిగా తడికమళ్ల నాగేంద్ర, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ కోత

సత్తుపల్లి: పట్టణంలోని కృషి బైపాస్‌రోడ్, లలితకుమారి ఆస్పత్రి రోడ్లలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మతులు చేపడుతున్నందున సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని సూచించారు.

సమ్మెబాటలో సెకండ్ ఏఎన్ఎంలు



డాక్టర్ అవినాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10, 11వ తేదీల్లో నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు శనివారం గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అవినాష్‌కు వినతిపత్రం అందించారు. 14 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో సెకండ్ ఏఎన్ఎంగా పని చేస్తున్నామని, ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు మిరియమ్మ, కె.మంజుల, లక్ష్మి, హైమావతి, కృష్ణవేణి, రమాదేవి, శాంతిప్రియ, రత్నకుమారి, సునీత, సంధ్యారాణి పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె నోటీస్..

మధిర: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎంఈఓ కార్యాలయ సిబ్బందికి శనివారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. ఈ నెల 10, 11 తేదీల్లో దీక్షలు, 12న జిల్లా కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురళి, చిన్ని, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైరాలో భారీ బైక్‌ర్యాలీ

వైరా: దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని వైరాలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. వైరాలోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి సుమారు 1,500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైరా ద్వారకా నగర్ వద్ద గల స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖరరెడ్డి, నాయకులు విజయాబాయి, నాగి, రాజశేఖర్, శ్రీనివాసరావు, రహీం, సైదులు, రమేష్, మురళి, శేషగిరి, నరసింహారావు, కౌన్సిలర్లు లక్ష్మీబాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాయకులు

వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ టీపీ నాయకులు శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో, ప్రధాన సెంటర్లలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు, అల్పాహారం పంచి పెట్టారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ మట్టా దయానంద్, నున్నా రామకృష్ణ



మధిర: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మల్లు నందిని, నాయకులు



తల్లాడ: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొండూరి సుధాకర్



పెనుబల్లిలో..



చింతకాని: పందిళ్లపల్లి గ్రామంలో..



బోనకల్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, వైఎస్సార్ టీపీ శ్రేణులు



కొణిజర్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముదిగొండ: యడవల్లిలో..



సత్తుపల్లిరూరల్: బేతుపల్లిలో..



కారేపల్లిలో..



వేంసూరు: కల్లురుగూడెంలో..



ఏన్కూరులో..